నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 23 ఏప్రిల్ 2025
పేజీలు 8



# గ్రామ కంఠం స్వాహా...,




అంగన్వాడికి ఇచ్చిన స్థలం హాంఫట్,,,

- నాయకులను అడ్డం పెట్టుకొని నిర్మాణాలకు రంగం సిద్ధం,,
- సహకరించని అధికారులపై అసత్య ప్రచారాలు,,,
- ప్రశ్నిస్తే అధికారం మాదే ,,ఏమైనా చేస్తాం,,,
- ఇంతకీ పుల్లంపేట లో గ్రామ కంఠం స్థలం ఎలా వచ్చిందో,,,

అధికారులు ప్రశ్నిస్తే వితండవాదం,,,



అది గ్రామం మధ్యలో ఉన్న విలువైన గ్రామ కంఠం స్థలం.చాలా ఏళ్ల నుండి మండల కేంద్రం లో లైబ్రరీ నిర్మాణానికి స్థలం కోసం వెతకడం,ఇక్కడ గ్రామకంఠం ఉందని అధికారులు గుర్తించడం జరిగింది. అయితే లైబ్రరీ నిర్మాణానికి ఆ స్థలం సరిపోదని, కనీసం అంగన్వాడికి అయినా వినియోగించు కోవచ్చు అని అధికారులు గ్రామ కంఠం ను అంగన్వాడి కి కేటాయించి,అందుకు కావలసిన మ్యాప్ ను కూడా సిద్ధం చేసి గుంతలు కూడా తీశారు.చిన్న చిన్న సమస్యల వలన నిర్మాణం ఆగిపోయింది.అయితే అందరికీ ఈ విషయం తెలిసినా ఇప్పుడు మిగతా 2లో



# తెలుగు తమ్ముళ్లు ఒక్కతాటిపై

- జోరందుకున్న ఆత్మీయ కలయికలు
- హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు
- కలిసికట్టుగా ఉంటే టిడిపికి అడ్డు లేదంటూ ఆనందం వ్యక్తం
- గీతాంజలి రమణ ఆత్మీయ ఆహ్వానానికి చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేటలో ఆత్మీయ కలయికల జోరు తెలుగు తమ్ముళ్లు కనిపిస్తుంది. మంగళ వారం పార్టీ సీనియర్ నాయకులు గీతాంజలి విద్యా సంస్థలచైర్మన్ సంబావు రమణ ఆహ్వానం మేరకు తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు వెళ్లడం కుటుంబ సమేతంగా మిగతా 2లో

# కలిసి కట్టుగా పనిచేద్దాం,,, రాజంపేటలో టిడిపి జెండా ఎగరేస్తాం,,,

-టిడిపి కార్యకర్తల పార్టీ,,,

-నాయకులు కార్యకర్తల కోసం అన్ని విధాలా అండగా ఉంటాం,,,

-రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** అందరం కలిసి కట్టుగా పని చేసి రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేద్దాం అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళ వారం మేకవారిపల్లి, కొల్లావారి పల్లి, మిట్టమీద పల్లెకు చెందిన టిడిపి ముఖ్యనాయకులు ఆయనను కలిసారు.ఈ సందర్భంగా చమర్తిని టిడిపి శ్రేణులు మిగతా 2లో





# అత్యాచారయత్నం చేయబోయిన నిందితుడికి రిమాండ్

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: శనివారం తెల్లవారుఝామున ఒక మైనర్ బాలిక మీద అత్యాచారయత్నం, చంపడానికి ప్రయత్నం చేసిన కూని వెంకటేశ్వర్లు శివమణి (23) అను అతడిని మంగళవారం ఉదయం మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతంలో తిరుగుతుండగా అరెస్టు చేసి రైల్వే కోడూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. ఎస్ డి పి ఓ మనోజ్ ఆదేశాల మేరకు పై కేసులో ముద్ధాయిని పట్టుకొనడానికి ఇన్స్పెక్టర్ హేమ సుందర రావు సిబ్బంది శ్రమించి వెంటనే ముద్దాయిని పట్టుకుని అరెస్టు చేసినందులకు ఇన్స్పెక్టర్ ని సిబ్బంది ని అభినందించారు.సదరు కూని వెంకటేష్ పైన ఇంతకు ముందు ఒక దొంగతనం కేసు, రెండు రాబరీ కేసులు, ఒక ఎర్రచందనం కేసు ఉన్నాయి. ప్రస్తుతం అన్ని కేసులు వివిధ కోర్టు ల లో ట్రైల్ నడుస్తున్నాయి.

# కలిసి కట్టుగా పనిచేద్దాం,,, రాజంపేటలో టిడిపి జెండా ఎగరేస్తాం,,,



**(మొదటి పేజీ తరువాయి)**ఘనంగా సన్మానించారు అనంతరం చమర్తి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల పార్టీ అని,ప్రతి కార్యకర్తకు పార్టీ పై హక్కు ఉందని,ప్రతి ఒక్కరికి పార్టీతో పాటు ,నాయకులు కూడా సముచిత గౌరవం ఇవ్వాల,కాబట్టి కార్యకర్తలే పార్టీ కి వెన్నుముక అని ఆయన తెలియజేశారు. అందరం కలసి కట్టుగా పని చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ సత్తా చాటాలని,ప్రతి కార్యకర్త కు అందుబాటులో ఉంటామని,వారి సమస్యల పరిష్కారానికి,కార్యకర్తల గౌరవానికి అండగా ఉంటామని అందరం కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేసి మన రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన కు మంచి ఫలితాలు సాధించాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడితే అధిష్టానం సూచన మేరకు రాజంపేట నియోజకవర్గంలో చమర్తి ఆదేశాల మేరకు కలిసికట్టుగా పనిచేస్తామని, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటే రాజంపేటలో టిడిపికి తిరుగులేదని, అందరినీ కలుపుకుపోతున్న సమర్థి నాయకత్వంలో టిడిపి రాజంపేటలో పాగా వేయడం ఖాయమని వారు తెలియజేశారు.







# తెలుగు తమ్ముళ్లు ఒక్కతాటిపై



**(మొదటి పేజీ తరువాయి)**చమర్తికి ఆత్మీయ స్వాగతం పలకడం పట్ల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం లాంటి పెద్ద కుటుంబంలో అందరూ కలిసికట్టుగా ఉంటే ఎలాంటి విజయాలు సాధించవచ్చో గతంలో నిరూపించామని, ఇప్పుడు మరలా రాబోయే ఎన్నికలలో నిరూపించబోతున్నామని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టతకు, విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని వారు తెలియజేశారు. అలాగే అన్నదమ్ముల పార్టీలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి పనిచేయాలని సమస్యలు ఉంటే కూర్చొని చర్చించుకుని పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబావు వినయ్ కుమార్, దొంతం శివ, ఊటుకూరు మాజీ సర్పంచ్ ఎమ్మెల్ టు నారాయణ, కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య నాయకులు రమేష్ కుమార్, శరణ్య గ్రానైట్స్ నరసింహ,మందపల్లి కొండా శ్రీనివాసులు,ఉద్దండం వెంకటస్వామి ,ఉద్దండం సుధాకర్ ,తుమ్మల అగ్రహారం సుధాకర్,తోటా రామయ్య ,అబ్బిగారి గోపాల్ ,శేషమాంబపురం శేఖర్ ,గణేష్ ,మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ కంఠం స్వాహా,,,

(మొదటి పేజీ తరువాయి)ఈ గ్రామ కంఠం స్థలం వేరొకరి **పేరుతో రిజిస్టర్ కావడం తో అందరూ షాక్ అయ్యే పరిస్థితి.ఎందుకంటే 2018 లో గుట్టు చప్పుడు కాకుండా జరిగిన తంతు అధికారం అడ్డం పెట్టుకొని నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధం చెయ్యడంతో బయట పడింది.ఇంతకీ ఈ రిజిస్ట్రేషన్ చేసుకున్న తీరు చూస్తే భవిష్యత్తు లో ప్రజలు ఏమిటే వారి సొంత ఆస్తులు కూడా స్వాహా అయ్యే పరిస్థితి.ఇంతకి గ్రామ కంఠం స్వాహా కథేంటో చూద్దాం,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**
మండల కేంద్రం అయిన పుల్లంపేటలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో సర్వే నెంబర్ 293లో గ్రామ కంఠం స్థలం ఉండేది.అయితే భూములు, స్థలాలు స్వాహా చెయ్యడం లో నిపుణులైన కొందరు అంగన్వాడి పాఠశాల నిర్మాణానికి కేటాయించి స్థలాన్ని కాజేసి తల్లి తన కొడుకుకి దానం క్రింద రాయించినట్లుగా రిజిస్ట్రేషన్ చేయించారు.ఇటీవల గ్రామ కంఠం స్థలంలో మట్టితోలి చదును చేస్తుంటే గ్రామస్థుల పిర్యాదు మేరకు అక్కడికి వెళ్ళిన అధికారులకు రాష్ట్రంలోనే నేను గొప్పవ్యక్తి నీ అనుకునే ఒక ఆయన ఆది మాకు రిజిస్టర్ అయ్యిందని చెప్పడం చూసి అటు అధికారులకు ఇటు ప్రజలకు దిమ్మ తిరిగింది.మరి గ్రామ కంఠం స్థలం ఆమెకు ఎలా వచ్చింది.ఆమె తన కొడుకుకి ఎలా రిజిస్టర్ చేయించి అంటే మాత్రం ఏమో సార్ మాకు కనపడదు అంటూ సినిమా డైలాగ్‌లు చెప్తున్నారు.




**అనుభవంలో లేనిస్థలం ఎలా రిజిస్టర్ అయ్యిందో,,,**

గ్రామ కంఠం ఒక వ్యక్తి పేరుతో రిజిస్టర్ కావాలి తప్పనిసరిగా వారి కొన్ని ఏళ్లుగా వారి అనుభవంలో ఉన్నట్టు అధికారులు ధ్రువీకరించాలి, లేదా ఏదైనా నిర్మాణాలు జరిపి ఉండాలి. ఇలాంటివి ఏమీ లేకుండా, ఎలాంటి నిర్మాణాలు లేకుండా, అంగన్వాడికి కేటాయించిన స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఒక తల్లి తన కొడుకుకి దాన విక్రయం కింద రాయించడం, అందుకు సాక్షులు కూడా తన పెద్ద కొడుకు, కోడలు పెట్టడం చూస్తుంటే గ్రామకంఠం స్వాహాలో ఫ్యామిలీ మొత్తం తలా ఒక చెయ్యి వేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. మరి ఎటువంటి ఆధారాలు లేకుండా, అనుభవంలో లేకుండా పిల్లల కోసం నిర్మించాల్సిన అంగన్వాడి స్థలాన్ని స్వాహా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ఇన్ని రోజుల తర్వాత ఎందుకు బయటపడింది,,,**

2018లో గ్రామ కంఠం స్థలాన్ని స్వాహా చేసి, ఇన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న వారు ఇప్పుడు నిర్మాణం చేసేందుకు ఎందుకు రంగం సిద్ధం చేశారు అంటే మాత్రం స్వాహా చేసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రినీ, యువ నేతను డైరెక్టుగా కలిసే శక్తి ఉన్న నేత అంట. నియోజకవర్గ నాయకులకు అన్ని ఈయనే అంట. ఎవరైనా అడిగితే వారిని అడ్డు తొలగించేందుకు వెనకాడరంట, సాక్షాత్తు ఎమ్మెల్యే కానీ, నాయకులు కానీ ఆయన పర్మిషన్ లేకుండా పుల్లంపేటలో అడుగుపెట్టలేరు అంట. ఇన్ని ఎలివేషన్లు ఇస్తూ వారిని ప్రశ్నించిన అధికారులపై, ప్రజలపై దురుసుగా మాట్లాడుతూ బెదిరిస్తూ, భయపెడుతూ, హంగామా చేస్తూ అధికారం మాది మమ్మల్ని ఎవరు ఆపేది, మా ఎనక మహామహులు ఉన్నారంటూ గ్రామకంఠ స్థలంలో నిర్మాణాలు జరిపేందుకు సిద్ధమవడంతో ప్రజలు గమనించడం, అధికారులు రావడం, వారికి హెచ్చరిక లాంటి మాటలతో రిజిస్టర్ అయింది అని చెప్పడంతో అసలు విషయం బయటికి పొంగింది. మరి ఇంతకీ గ్రామ కంఠం స్థలాన్ని నొక్కేసిన గనులు ఎవరు అనుకుంటున్నారు అదేనండి రాష్ట్రంలోనే నేరుగా లోకేష్‌తో మాట్లాడే సత్తా ఉన్న నేత. నేత అనేకంటే ఆయన ప్రభుత్వ ఉద్యోగంకి సెలవు పెట్టీ మరి రాష్ట్రం కోసం త్యాగం చేస్తున్న నేత అని చెప్పొచ్చు.ఇప్పటికైనా అధికారులు ఈ గ్రామ కంఠం కథేంటో తేల్చి, స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకొని, గ్రామ కంట స్థలాన్ని వేరొక అవసరాలకు ఉపయోగించుకోవాలని పలువురు కోరుతున్నారు.

**మాట వినకపోతే బదిలీలే,,**

గతంలో గ్రామకంఠ విషయంలో తమకు అనుకూలంగా వ్యవహరించలేదని కారణంతో ఇక్కడ పనిచేస్తున్న ఒక అది బాగా అధికారిపై కూడా కావాలని ఫిర్యాదులు చేస్తూ అతన్ని ఇక్కడి నుంచి బదిలీ చేయించడం గమనార్హం. నియోజకవర్గ నాయకులకు అధికారులపై తప్పుడు ఫిర్యాదులుస్తూ తమకు సహకరిస్తే సరే లేదంటే బదిలీలు అంటూ పుల్లంపేట మండలంలో ప్రభుత్వ ఉద్యోగి అలియాస్ రాజకీయ రాష్ట్ర నేతగా వ్యవహరిస్తున్న ఒక వ్యక్తి ఆగడాలు అన్ని ఇన్ని కావు. మరి నియోజవర్గ నాయకులకు ఇతని ఆగడాలు తెలుసో లేదో తెలియదు కానీ, ఈయన మాత్రం ఆ వెనక వారే ఉన్నారు, నేను చెప్పిందే వేదం, నేను చేసేదే చట్టం, మేము కబ్జాలే చేస్తాం మమ్మల్ని ఎవరు అడిగేది అంటూ అధికారుల నుండి సామాన్య ప్రజల వరకు అందరినీ బెదిరిస్తున్నారని ప్రజలు కోడైపోతున్నారు.




**కొసమెరుపు:**అసలు వారి ఆధార్‌లు చూస్తే అన్నీ పక్కన ఉన్న గ్రామానికి,మరి ఇక్కడ అనుభవంగా గ్రామ కంఠం ఎలా వచ్చిందో. అన్నీ ఉన్నమ్మ అణిగిమణిగి ఉంటే ఏమి లేనమ్మ ఎగిరెగిరి పడుతుంది అనేలా ఉంది ఆ వ్యక్తి వ్యవహారం.



## మేడేను విజయవం తంచేద్దాం

**పీలేరు మేజర్ న్యూస్:** 139వకార్మకదినోత్సవంమేడేనువిజయవంతంచేదామని మేడే పోరాటాస్పూర్తితో కేద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరరిస్తున్న కార్మిక వ్యతిరేక కార్పొరెట్ అనుకూల విధానాలపై ఉద్యమిదామని ఎఐటీయూసీ జిల్లాకార్యదర్శి యశోద తెలిపారు. మంగళవారం స్థానిక కార్యలయం ఎఐటీయూసి ముఖ్యనాయకులు సమావేశం జరిగింది. సందర్భంగా ప్రదాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ఎనిమిదిగంటల పని దినాల కోసం పెద్దఎత్తున కార్మికవర్గం పోరాడి సాదించుకున్న ఎనిమిదిగంటల పనిదినాలను నేడు కార్మిక ఓట్లతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నిగంటలు పెంచి కార్మికశ్రమను దోచుకోవడమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తోదన్నారు మేడే పోరాటస్పూర్తితో కార్మికవర్గం బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్నా కార్మికవ్యతిరేఖ విదానాలను పోరాటాల ద్వారా ఎండకడతామని తెలిపారు. బీజేపి పాలనలో ప్రభుత్వరంగ సంస్థలన్నింటీని కార్పోరేట్ శక్తులకు కటపెటారు. ప్రదాన కార్యదర్శి కెనరసింహులు, జిల్లా కార్యదర్శ డి.యశోద పి.వెంకటరత్నమ్మ బి.నీలవతి ఎ.రమణమ్మ రెడ్డెమ్మ భారతమ్మ

## ఘనంగా అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం



**పీలేరు మేజర్ న్యూస్:** అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీలేరు అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవ వేడుకలు పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి.జి.నటరాజన్ మాట్లాడుతూ పుడమి తల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.జీవ జంతువులకు ప్రకృతి వనరులకు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఒక సవాలుగా పరిణమించాయని అన్నారు. వాతావరణ కాలుష్యాన్ని అధికం చేసే ఎలక్ట్రానిక్ వ్యర్థాలు,మందు గుండు సామాగ్రి, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను సమర్థవంతంగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులందరి చేత అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. పురవీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల,ఎన్‌జిసి కో ఆర్డినేటర్ మురళి ఉపాధ్యాయులు ఎర్రయ్య, జనార్దన్ రెడ్డి రమణా రెడ్డి, గౌస్ బాషా, నాగవేణి, శ్రీమతి షరీఫున్నీసా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జి శ్రీరాములు పాల్గొన్నారు.



## తప్పడం తప్పు కాదు.. తొందరపడొద్దు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రిజల్ట్స్ వస్తూ ఉంటాయి. పరీక్షలు వ్రాస్తే రిజల్ట్స్ రావడం కామనే కదా. పాసైనవాళ్లు సంబరాలు చేసుకుంటే.. ఫెయిలయ్యామని, మార్కులు తక్కువొచ్చాయని కొందరు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. ఫెయిలైతే జీవితంలో ఓడినట్లు భావించకండి. ఇప్పుడు తప్పితే.. సప్లిమెంటరీ అనే సెకండ్ ఆప్షన్ ఉంది. కానీ, తప్పుడు నిర్ణయం తీసుకుంటే.. మీరే ప్రాణంగా బతికే మీ వాళ్ల జీవితకాలపు కన్నీళ్లకు కారకులవుతారు. తప్పడం తప్పుకాదని గ్రహించి.. సప్లిమెంటరీలోలో పాసై కాలర్ ఎగరేయండి.

# సిపిఎం ఎంఎల్ లిబరేషన్ ఆవిర్భావ దినోత్సవం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ వ్యాప్తంగా జరుగుతున్న జెండా ఆవిష్కరణలో భాగంగా రైల్వే కోడూరు టౌన్‌లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య. మాట్లాడుతూ 1974వ సంవత్సరం పశ్చిమబెంగాల్లోని నగ్జల్‌బరి ప్రాంతంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకముగా పార్టీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. అధికారంలో పార్టీని విభేదించి బడుగు,బలహీన వర్గాల కోసం, భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి భూమిని సాధించి పెట్టాలని అధికార పార్టీలో ఉన్న భూస్వాములను వ్యతిరేకించి సిపిఎం ఎంఎల్ లిబరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.పార్టీ ఏర్పాటు అయిన ఆనాటి నుండి నేటి వరకు అనేక ఇబ్బందులను, నిర్బంధాలను అధిగమించి ఇప్పుడు జాతీయస్థాయిలో వామపక్ష పార్టీలలో అగ్రగామిగా ఉందని గుర్తు చేశారు. అందులో భాగంగానే బీహార్ చత్తీస్గఢ్ జార?ండ్ మహారాష్ట్ర రాష్ట్రాలలో శాసన సభ్యులను పార్లమెంటు సభ్యులు కలిగుందన్న విషయాన్ని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం భారతదేశ సంపదను అధానీ అంబానీలకు అప్పజెప్పడం కోసము కాగా ఆపరేషన్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసులు పైన నరమేధం సృష్టిస్తున్నదని దీన్ని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. వక్స్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి తద్వారా ఐక్యంగా ఉన్న భారత ప్రజల వద్ద అనైక్యత సృష్టించి భారతదేశాన్ని హిందువు దేశంగా ప్రకటించకూడదు, అన్ని విధాల కృషి చేస్తున్న దని తెలిపారు.ఇది సరైన పరిమాణం కాదని ఇదే కొనసాగితే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చి ఆ రకంగా బిజెపికి బుద్ధి చెప్పే పరిస్థితులు వస్తాయినీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు సుబ్బయ్య జయసింహ తదితరులు పాల్గొన్నారు.




# గత 30 సంవత్సరాల పోరాటంతో మాదిగల ఆకాంక్ష నెరవేరింది

**వాల్మీకిపురం మేజర్ న్యూస్:** ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గ వాల్మీకిపురం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంత బాలకృష్ణ, ఎం ఆర్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ కో ఇన్చార్జి అమరాల వెంకటరమణ, ఎంఎస్పి సీలేరు నియోజకవర్గ కో ఇన్చార్జి ముల్లంగి రెడ్డప్ప, ఎం ఈ ఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వరయ్య ఆధ్వర్యంలో వాల్మీకిపురం మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద విజయ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన అనంతరం మహాజననేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ అములుతో మాదిగ జాతి అమరవీరులకు అంకితం



అవుతుందని కొనియాడారు ఎప్పటికీ మందకృష్ణ మాదిగ కు యావత్ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు ఈ వర్గీకరణ అమలుతో ఎవరికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం షెడ్యూల్ కులాలకు ఎస్సి 59 ఉప కులాల ప్రజలకు మొత్తము 15 శాతము రిజర్వేషన్ ఉండగా అందులో వారి వారి జనాభా దామాస ప్రకారం గ్రూప్1 రెల్లి ఉపకులాలకు 1 శాతం, గ్రూప్ 2 మాదిగ ఉప కులాలకు 6.5 శాతము, గ్రూప్ 3 మాల ఉప కులాలకు 7.5 శాతము గా వర్గీకరించి రెండు మూడు గ్రూపుల్లో 0.5 శాతము ఉన్నందున దీన్ని సర్దుబాటు చేసేందుకు కేంద్రం అమలు చేస్తుందని దీంతో ఎవరికీ ఎటువంటి నష్టం లేదని అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు ప్రసాద్, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులు మంద వెంకటరమణ, మదన మోహన, నామాల నరసింహులు, గంత నారా ప్రతాప్, నగరిమడుగు చందు, నామాల నరసింహులు (చిన్నోడు) తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు బండ్ల వంకలోకార్డెన్ సెర్చ్





పీలేరు మేజర్ న్యూస్: గురువారం ఉదయం 5:00 గంటల నుండి పట్టణంలోని బండ్ల వంక ప్రాంతంలో కార్డన్ %డ% సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ సమయంలో, అనుమానాస్పద వ్యక్తులు మరియు వారి ఇళ్లను వివరంగా తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) లేకుండా ఉన్న సుమారు 25 మోటారు బైకులును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి చట్టబద్ధత మరియు యజమానులను గుర్తించేందుకు విచారణ కొనసాగుతోందని అలాగే, నాటుసారా, గంజా వంటి మత్తు పదార్థాలను కలిగి ఉండే లేదా విక్రయించే అవకాశం ఉన్న వ్యక్తుల ఇళ్లను మరియు పరిసరాలను పోలీసులు పరిశీలించారు., కాలనీవాసులతో సమావేశమై ప్రజల అవగాహన కోసం పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో ప మత్తు పదార్థాల నియంత్రణ కోసం రూపొందించిన %ు=% కోడ్ వ్యవస్థ, మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వంటి పలు ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ప్రజలు తమ అభిప్రాయాలను చెప్పాలని, సంఘంలో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత గోప్యతను కాపాడుతామని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని సీఐ యుగంధర్ , ఎస్సై బాలకృష్ణ, బరోసా ఇచ్చారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా ఎక్లిటికా - 2025 కార్యక్రమం

– ఆకట్టుకున్న విద్యార్థుల టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్స్





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మంగళవారం జాతీయస్థాయి సాంకేతిక సింపోజియం (ఎక్లిటికా – 2025) ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షేక్ మొహమ్మద్,ఫౌండర్ అండ్ సి.ఈ.ఓ,డ్రీమ్ (వీ.ఎల్.ఎస్.ఐ) లిమిటెడ్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్ (వీ.ఎల్.ఎస్.ఐ) టెక్నాలజీపై తాజా అభివృద్ధులు మరియు పరిశ్రమలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు (వి.ఎల్.ఎస్.ఐ) టెక్నాలజీ యొక్క ప్రాథమిక సమాచారం, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ డిజైన్ ఫ్యాబ్రికేషన్ ప్రక్రియ,పరిశ్రమ అవసరాలు,ఇంటర్వ్యూకు సిద్ధమయ్యే విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రపంచంలో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రఖ్యాత గాంచిన సెమికండక్టర్స్ కంపెనీలు డిజైనింగ్ సంబంధించి ఎన్నో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నా యని,ఒక్క ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విద్యార్థులకే కాకుండా కంప్యూటర్ సైన్స్,ఎలక్ట్రికల్ విభాగాలకు సంబంధిచిన విద్యార్థులకు కూడా అవకాశాలు చాలా ఉన్నాయని, అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ విద్యార్థులు (వి.ఎల్.ఎస్.ఐ) రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు,ఆ అవకాశా లను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలపై సమగ్రమైన అవగాహన పొందగలరన్నారు. ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంకు సుమారు 200 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఈవెంట్‌లో ఇతర పోటీలలో పాల్గొనడానికి వచ్చారన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రోత్సహించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజ శేఖరన్,ఈవెంట్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్ సౌరవ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో నేరాలను అరికట్టడానికే కార్డెన్ సెర్చ్

– డిఎస్పీ ఎస్.మహేంద్ర వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : నేరాలను అరికట్టడానికే కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ మహేంద్ర తెలిపారు.మంగళవారం తెల్లవారుజాము 5 గంటలకే మదనపల్లె పట్టణంలోని శివాజీ నగర్ ప్రాంతంలో డిఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ,టూ టౌన్ సిఐ రామ చంద్ర,బి.కొత్తకోట సీఐ జీవన్ బాబు,సబ్ డివిజన్ పరిధిలోని 8 మంది ఎస్ఐలు,88 మంది పోలీసు సిబ్బంది,స్పెషల్ పార్టీలతో దాదాపు రెండు గంటలపాటు శివాజీ నగర్ ప్రాంతంలోని అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేశారు.రికార్డులు సక్రమంగా లేని 22 ద్విచక్ర వాహనాలు,రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా శివాజీ నగర్ ప్రాంత ప్రజలకు శాంతి భద్రతల విషయంలో అనుసరించ వలసిన విధి విధానాల గూర్చి డిఎస్పీ తెలిపారు. అక్రమ నాటు సారా,అక్రమ మద్యం,గంజాయి,జూదము వంటి వాటిపై నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు సరైన రికార్డులు కలిగి ఉండాలని, ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.వేసవి సెలవుల సందర్భంగా ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు నగదును ఉంచి బయట ఊర్లకు వెళ్ళవద్దని తెలిపారు.ఏదైనా బ్యాంకు లాఖరులో భద్రపరుచుకోవాలని,మహిళలు ఒంటరిగా వాకింగ్ వెళ్లకూడదని సూచించారు.ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించినప్పుడే పూర్తిస్థాయిలో నేరాలను అదుపు చేయగలమని వివరించారు.

# ఘనంగా ప్రారంభమైన బుగ్గకాలువ బోయకొండ గంగమ్మ జాతర

– తొలిపూజకు హాజరైన వైసీపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బుగ్గకాలువలో వెలసిన బోయకొండ గంగమ్మ జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.తొలిపూజలో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు నిస్సార్ అహమ్మద్,ఎస్.ఎ.కరీముల్లాలకు అపూర్వ స్వాగతం పలికి పూల మాలలు వేసి,దుశ్శాలువతో సన్మానించారు.అమ్మవారికి అభిషేకాలు, పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్న వారు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం భక్తుల పూజలు అందుకునే గంగమ్మకు ప్రతి ఏటా వైభవంగా జాతర నిర్వహించడం ఆనవాయితీ వస్తోందన్నారు.మదనపల్లె పట్టణ ప్రజానీకం శుభకార్యాలు తలపెట్టిన సమయంలో గంగమ్మను దర్శించుకుంటారన్నారు.జాతర పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.జాతర సందర్భంగా మదనపల్లె చూట్టు పక్కల ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.అమ్మవారి జాతరకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హరి,లక్ష్మీదేవి,యూనస్,పవన్ తేజ,రవితేజ, వేణు గోపాల్‌రెడ్డి,మహేష్,చిప్పిలిమల్లికార్జునరెడ్డి,శారద,నాగమణి తదితరులుపాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జహా

– కార్డుతో అనేక ప్రయోజనాలు కలుగుతాయని వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్యం కార్డులను మదనపల్లి శాసన సభ్యులు ఎం.షాజహాన్ బాషా చేతులు మీదుగా పార్టీ కార్యాలయం నందు మంగళవారం నియోజకవర్గంలోని నాయకులకు పంపిణీచేశారు.బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషించిన నాయకులకు కార్డులను అందజేసి వాటిని పార్టీ సభ్యత్వం తీసుకొన్న వారికి అంద జేయాలని కోరారు.అలాగే వారికి పార్టీ ఆశ యాలను తెలియజేస్తూ,పార్టీ కార్యక్రమాల్లో పాలు పంచుకొనే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,1వ వార్డు ఇంచార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు, వార్డు అధ్యక్షుడు డ్యాన్స్ రెడ్డెన్న,నాయకులు జెసిబి వేణు,విద్యాసాగర్, నాగమణి, గౌస్, వినోద్,దాదుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎంఈఓలు



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వీరబల్లి పంచాయతీలో ఎంకే వడ్డేపల్లిలో ప్రాథమికపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎం. రెడ్డి హారిక ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపేడ్‌లో ప్రతి బా పాటవాలు చూపినందుకుగాను గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఆ విద్యార్థిని ఎంఈఓ లు రామకృష్ణుడు, కృష్ణయ్య లు అభినందించడం జరిగింది. అదేవిధంగా అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విభ ఇంగ్లీష్ ఛాంపియన్స్‌లో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలను ఎంఈఓ లు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులనుఅభినందించారు. ఆపాఠశాలప్రధానోపాధ్యాయులుసి శివరామరాజుఅధ్యక్షతనఈకార్యక్రమాన్ని నిర్వహిఒచడం జరిగింది. ఇందులో భాగంగానే పాఠశాలవార్షికోత్సవంకూడా నిర్వహించారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అప్పయ్య రాజుపేట మరియు పెరియవరం ఏ డబ్ల్యు ప్రాథమిక పాఠశాలలు కలసి అప్పయ్యరాజుపేట లో ప్రభుత్వ ఆదేశానుసారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ పాఠశాలల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది ఈ సమావేశానికి పాఠశాల యాజమాన్యకమిటీ చైర్మన్ సర్వర్వల్లి, సదరు పంచాయతీ ఉపసర్పంచ్ సయ్యద్ ముస్తాక్, గ్రామపెద్దలుసయ్యద్ముక్రం చాంద్, మండల విద్యాశాఖ అధికారులు చక్రధర రాజు, నాగ తిరుమల రావు, మండల విద్యాశాఖ సిబ్బంది, సిఆర్ఎంటిలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఝాన్సీ విజయ రాణి, ఉపాధ్యాయులులగిడిసత్యనారాయణ రాజు, మురళి, కరణం హైమావతి మేడం, సుబ్బలక్ష్మి,గోర్లసుజాత శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థులతల్లిదండ్రులుగ్రామ పెద్దలు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ వార్షికోత్సవం నిర్వహించారు.ఈవార్షికోత్సవంలో విద్యార్థుల విద్య సాంఘిక సాంస్కృతి కార్యక్రమాలు తల్లిదండ్రులనుపాఠశాలయాజమాన్య కమిటీ సభ్యులందరినీ, ఉపాధ్యాయ అధికార సిబ్బందిని ఎంతగానో అలరిస్తూ విద్యార్థుల నమోదునుపెంచుటకుఎంతగానో తోడ్పడ్డాయి.



# అంబరాన్ని అంటిన శ్రీ నలంద స్కూల్ కన్వకేషన్ డే సంబరాలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ నలంద పాఠశాలలో గత రెండు రోజుల నుండి కన్వకేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజులో భాగంగా పాఠశాలలో ఎల్కేజీ నర్సరీ విద్యార్థులు డాన్సులు పద్యాలతో అదరగొట్టారు. అలాగే పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఒలింపిడ్ ఆస్ట్రాగెన్‌కి సంబంధించిన సర్టిఫికెట్స్‌ను రిటైర్డ్ ఎంఈఓ ఎం.శంకరయ్య చేతుల మీదుగా అందజేశారు. ఇక రెండవరోజుసంబరాలు అంబరాన్ని తాకాయి. యూకేజీ పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలో అడుగుపెట్టబోయే చిన్నారులకు కన్వకేషన్ డే ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిల్లలు తమ డాన్సులతో, స్పీచ్‌లతో స్కిట్‌తో కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను అబ్బుర పరిచారు. అలాగే ఒలింపిడ్‌లో జిల్లా స్థాయికి 43 మంది, రాష్ట్ర స్థాయికి 08 మంది జాతీయ స్థాయికి 02 ఎంపికైన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. రెండవ రోజు పాఠశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు అధ్యాపకులు, రచయిత ,కవి అయినటువంటి శ్రీ రామకృష్ణ చేతుల మీదుగా ఈ విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలోపాఠశాలకరస్పాండెంట్‌బాలుగారి వెంకట సుబ్బయ్య,అడ్మినిస్ట్రేటివ్‌ఆఫీసర్‌లక్ష్మణస్వామి,కోఆర్డినేటర్స్ శివ, లక్ష్మీనారాయణమ్మఅధ్యాపకబృందంవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# భాకరాపేటలో నూతన విగ్రహాలు ఊరేగింపు





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ భాకరాపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని శంకర దేవస్థానం నందు నూతన విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజుమంగళవారంఉదయంప్రభాత సేవ, ప్రధాన కలశ షోడశోపచార పూజలు, యంత్రములకు ,మూలవిరాట్ లకు పూజలు మంగళవారం సాయంత్రం భాకరాపేట గ్రామం పురవీధులలో మూలవిరాట్ గ్రామోత్సవం, కోలాటం వేసుకుంటూ గ్రామమంతా స్వాములవారిని ఊరేగింపుగా తిప్పుతూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఊరేగింపులోపాల్గొన్నభక్తులుభజనలుచేస్తూఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# శ్రీచైతన్య కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల దాతృత్వం

– వెలుగు సంస్థకు బియ్యం,కూరగాయలు,పండ్లు వితరణ






**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగుసంస్థలోమంగళవారంశ్రీచైతన్య కాలేజీ,శ్రీచైతన్య టెక్నో స్కూల్స్ విద్యార్థులు 20 కేజీల బియ్యం బస్తాలు 5,కూరగాయలు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ చైతన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు,శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ఆర్.ఐ శ్రీధర్,శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ఏఓ,వారి సిబ్బందిని,విద్యార్థిని,విద్యార్థులు వెలుగు సంస్థకు విచ్చేయగా వెలుగు వార్డెన్ స్వీటీ స్వాగతం పలికి,ఉతీర్ణత సాధించిన తేజస్వినికి అభినందనలు తెలిపారు .ఇటీవల రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఎంపీసీలో 1000కి 989 మార్కులు సాధించిన రాము మరియు రేణుక కుమార్తె తేజశ్వినితో పాటు,ఇంటర్మీడియట్ రెండో సంవ త్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు కలిసి వెలుగు వృద్ధాశ్రమం మరియు ప్రత్యేక పాఠశాలను సందర్శించి 20 కేజీల బియ్యం బస్తాలు 5,కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు చేశారు. ఈ సందర్భంగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మున్ముందు ఇంకా గొప్పగొప్ప చదువులు చదివి గురువులు,తల్లిదండ్రులకు, దేశానికీ మంచి పేరు తీసుకు రావాలని ఆశీర్వదించారు. వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూఇంతగొప్పగాచదువులుచెప్పి,ప్రతిఒక్కరినితీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే మంచి మంచి సేవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. తదుపరి ఉతీర్ణత సాధించినవిదార్థులందరుకేక్‌కట్‌చేసివృద్ధులకు,దివ్యాంగులకు పంచిపెట్టారు. శ్రీ చైతన్య కళాశాల టెక్నో స్కూల్స్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాల్లో ముందుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వెలుగు సంస్థ తేజస్వినిని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు. అలాగే శ్రీ చైతన్య కళాశాల మరియు టెక్నో స్కూల్స్ యాజమాన్యంనుకూడావెలుగు సంస్థ సిబ్బంది శాలువాతో సత్కరించి, మొమెంటోను అందజేశారు. శ్రీచైతన్యకళాశాలటెక్నోస్కూల్స్‌యాజ మాన్యం,విదార్థులు,వెలుగుసిబ్బంది,దివ్యాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాయక్



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం ఊరమాదిగ పల్లె గుండ్లపల్లి జేసీ కురవ పల్లి గ్రామాల నందు మండల విద్యాశాఖ అధికారి ఎం రవీంద్ర నాయక్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క సమగ్ర అభివృద్ధి సాధించడానికి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి స్వతంత్రంగా ఆలోచించే కృత్యదార విధానం గురించి, విద్యార్థి విద్యార్థుల సర్వోత్తముఖాభివృద్ధి వ్యక్తిత్వం గురించి, విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడం గురించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడమే కాకుండా అలాగే పాఠశాలల నందు విశాలమైన ఆటస్థలం, విశాలమైన తరగతులతులు విద్యార్థులకు ఉచిత యూని ఫారం, ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చడం, పాఠశాలల్లోనేఉచితంగా యూని ఫారం అందించడం మధ్యాహ్న భోజనం పథకం కింద నాణ్యమైన భోజనం అందించడం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యా ర్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీగా వెళ్లి సమగ్రాభివృద్ధి గురించి తెలియజేశారు. ఎంపీపీ పాఠశాలను నందు ఫస్ట్ క్లాసు గానుఊరమాదేపల్లి 5 అడ్మిషన్లు, గుండ్లపల్లి రెండు అడ్మిషన్లు, జెసి కురవపల్లి ఎంపీపీ స్కూల్ నందు మూడు అడ్మిషన్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి భీమ్లా నాయక్, పి.గిరి ప్రసాద్, బి నాగ ముని నాయక్, ఆదినారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలములోని సాలాబాద్ సచివాలయం, రాచగుడి పల్లి సచివాలయం,పెన్నపేరూరు సచివాలయం గంగపేరూరు సచివాలయములను మంగళవారం ఎంపీడీవో కులయ్య బాబు ఆకాశమేకంగా తనిఖీ చేయడం జరిగినది, ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ, సచివాలయమునకు వివిధ సమస్యలతో వచ్చుప్రజలతోఎలానడుచుకోవాలో సిబ్బందికి తెలియజేయడమైనది. పరిపాలనకు సంబందించిన వివిధ అంశములుపై సర్వేలు



ఎలాపూర్తిచేయాలోసిబ్బందికి తగు సూచనలుఇవ్వడముజరిగినది. ఈకార్యక్ర మంలో పంచాయతీకార్యదర్శులుశివకుమార్, అంజన్ కుమార్,మల్లికార్జున, పరిమళ, సౌజన్య సచివాలయసిబ్బంది పాల్గొనడము జరిగినది.

# ఘనంగా దగ్గుపాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు

**రాజంపేట మేజర్‌న్యూస్:** మంగళవారం భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంట్‌జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌ఆదేశాలమేరకు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి జన్మదినని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు విచ్చేశారు ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి భారతీయ జనతా పార్టీ నాయ కులందరికీ పంచిపెట్టారు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కావాలని భగవంతుడు ఆమెకు సంపూర్ణ ఆయురా రోగ్యములు ఇవ్వాలని అందరూ ప్రార్థించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్‌అసెంబ్లీకోకన్వీనర్ డాక్టర్ రాంప్రసాద్ రాష్ట్రఎస్సీమోర్చాకార్యవర్గసభ్యులు మృగరాజు రమణయ్య కార్యదర్శి జిల్లా కార్యదర్శి తోట శ్రీనివాస్ ధీర జ్ మాజీ మండలాధ్యక్షురాలు ప్రభావతిరాజంపేటపట్టణఅధ్యక్షులు రమణయ్య బిజెపి సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు ఎద్దుల రమణయ్య నాగరాజు నవీనుసుబ్రహ్మణ్యంనాయుడు మత కృష్ణయ్య ఎన్ గిరీష్ న్యాయవాదులు సురేష్ అలీ నందలూరుమండలంనాయకులుమహేష్ మండెం నాగేంద్ర జయ కుమార్ రెడ్డి అశోక్ హర్ష అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
24 ఏప్రిల్ 2025

# మదనపల్లెలో కన్నుల పండుగలా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శోభాయాత్ర



– పెద్దఎత్తున తరలివచ్చిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు – యావత్తు దేశం గర్వించదగ్గ మేధావి అని వక్తలు

**మదనపల్లె టౌన్,మేజర్ :** యావత్తు దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం మదనపల్లి పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శోభా యాత్రను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ఆధ్వర్యంలో కన్నుల పండుగలా నిర్వహించారు.ఈ శోభాయాత్ర ఏడీఎస్ వద్ద ప్రారంభమై చిత్తూరు బస్టాండ్,టౌన్ బ్యాంకు సర్కిల్, సీటీఎంరోడ్డుమీదుగాఆర్టీసీబస్టాండ్కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది.అనం తరం రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోన భాస్కర్,ప్రదీప్, రమేష్, లక్ష్మీ పతిలు మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన సమానత్వం సాధిం చిన నాడే ఆయనకునిజమైననివాళిలభిస్తుందన్నారు.ఎన్నో ఒడిదొడుకుల మధ్య జీవనాన్ని సాగించి అత్యున్నత శిఖరాలకు చేరినడాక్టర్బిఆర్అంబేద్కర్కేవలం ఒక వర్గానికి మాత్రమే కాదు యావత్ భారతా వనికి సొంత ఆస్తిగా చెప్పుకోదగిన వ్యక్తి అని కొని యాడారు.అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని,అంతటి స్ఫూర్తిదాయక వ్యక్తి సూచించిన సమానత్వం సాధించిన నాడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. జాతి యావత్తు గర్వించదగ్గ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజల ఆస్తి అన్నారు.ప్రపంచ మేధావి డాక్టర్బిఆర్అంబేద్కర్ఆశయసాధన కోసం కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా ప్రజలకు పెద్దఎత్తునఅన్నదానకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డీకే నారాయణ,ఉదయ్ కుమార్,మనోహర్ రియాజ్బాషా,క్రిస్టియన్మైనార్టీనాయకులు రిచర్డ్,దేవేంద్ర ,ప్రసాద్, మూర్తి,జీవన్ రాజ్,డ్యాన్స్ రెడ్డెప్ప,ప్రభాకర్ పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో నిరుద్యోగుల్లో ఆనందం

– టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న డిఎస్సీనోటిఫికేషన్ ఏపీ ప్రభుత్వం విడుదల చేయడంపై టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పదహారు వేలకుపైగా వివిధ రకాల ఉపాధ్యాయ నియామకాలకు ప్రభుత్వం ఇచ్చిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్ అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ విద్యా సంవత్సరానికే నియామకాల ప్రక్రియ కూడా పూర్తిచేస్తామని చెప్పడం ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.డీఎస్సీ పరీక్షకు సమాయత్తం అవుతున్న అభ్యర్థులకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కుమార్,శేఖర్,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేష్, నాయకులు గౌతంరెడ్డి,వి.రెడ్డి ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఉస్మాన్ నగర్ బైపాస్లో మంగళవారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. సంఘటన విషయం తెలుసుకున్న టౌన్ ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కొను ఊపిరితే ఉన్న వృద్ధుడిని 108 లో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గం మధ్యలో వృద్ధుడు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. అర్బన్ పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని అంకయ్య స్వామి దేవాలయం సమీపంలో చెన్నై, ప్రధాన రహదారి హైవే వద్ద శాంతి నగర్ దగ్గర చియ్యవరం పంచాయతీ నడింపల్లికి చెందిన చరణ్ (26) సోమవారం సాయంత్రం అదుపు తప్పి డీవైడర్ ను డీ కొనడంతో తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు.స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతిలో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో తీసుకుని పోయినఅనంతరంచికిత్స పొందుతూ మృతి చెందినట్లు రైల్వే కోడూరు ఎస్సై నవీన్ బాబు తెలియజేశారు.

## రైల్వే కోడూరులో దౌర్జన్యాన్ని అరికట్టండి : తహసిల్దార్కు వినతి పత్రం






**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో మండలంలోని రెడ్డివారి పల్లి పంచాయతీలో త్రిమూర్తి నగర్ గుంజ నది బ్రిడ్జి దగ్గర్లో దాదాపు15 కుటుంబాలు గిరిజన యానాదులు అక్కడ నివసిస్తున్నారు . 573 సర్వే నెంబర్లు దర్శ శేషయ్య శెట్టి దగ్గర రెండు బిట్లు 105 అడుగులు పొడవు వెడల్పు మరొకటి 50 మరియు 30 అడుగులు పొడవు వెడల్పుతో 1995లో అగ్రిమెంటు రాసి ఇచ్చారన్నారు . అందులో ఏడు ఇండ్లు, కట్టుకొని నివసిస్తున్నారు అన్నారు, మిగిలిన ఖాళీ స్థలంలో 25 సంవత్సరాల పైగా ఆ స్థలంలో టేకు మామిడి టెంకాయ, నిమ్మ, జామ, చింత, తదితర చెట్లు వేసి సాగు చేసుకుంటున్నారు అన్నారు. మంగళవారం బాధితులు పనులకు పోయిన సందర్భంగా ఇండ్ల దగ్గర ఎవరూ లేని సమయంలో దర్శ శేషయ్య కుమారుడు శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు , టిడిపి నాయకులతో, జెసిపి తో చెట్లను మాకులను దౌర్జన్యంగా ఏకపక్షంగా ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించడం పై మంగళవారం, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, సిహెచ్ చంద్ర శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంది కాళ్ల మణి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ,అడ్డుపడిన మహిళల్ని, కులం పేరుతో దూషించారన్నారు. గిరిజనల్ని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందన్నారు.తక్షణం రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని జిల్లా సర్వేర్లతో సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎక్కడో నెంబర్ చూపి గుంజున నదిని ఆక్రమిస్తున్నారని రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్రహిస్తున్నారని విమర్శించారు. రెడ్డివారి పల్లి బ్రిడ్జి వచ్చిన తర్వాత అక్కడ స్థలాలకు విలువ పెరగడంతో కూటమి నాయకులు రియల్ ఎస్టేట్లో,గుంజన నదిని కూడా కూడా ఆక్రమిస్తున్నారని , వరదలు వస్తే ప్రాణం వ్యక్తం జరిగితే ఎవరు బాధ్యతలు ఇస్తారని ప్రశ్నించారు. గిరిజన యానాదులు స్థలాల లో సాగు చేసిన చెట్లు తొలగించి దౌర్జన్యాలకు పాల్పడిన ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.తహశీల్దార్కి వినతిపత్రంఅందజేశారు. రికార్డులు పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశారు. యానాదులకు న్యాయం చేయాలని లేకుంటే ఇక్కడ గుడిసెలో వేసి సిపిఎంఅండగానిలబడుతుందిఅన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, బొజ్జ శివయ్య, సిఐటియు మండల నాయకులు, సి. సుభాన్, గిరిజన నాయకులు, చలపతి, బాధితులు పి సుబ్బరాయుడు, గోవర్ధన్ వెంకటస్వామి, రామయ్య, గోపి కేశవులు, నవీన్ కుమార్, రాజేష్, ఈశ్వరయ్య,సుజాత జయమ్మ జ్యోతి పెంచలమ్మ, ధనమ్మ, అమరావతి, రమాదేవి,పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారుల తప్పిదాలకు రైతులను బలి చేస్తారా..?

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు ఆగ్రహం – పార్టీ నాయకులతో కలిసి రైతు కుటుంబాలకు పరామర్శ



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మదనపల్లి మండలం,పొన్నూటిపాలెం గ్రామంలో వేటగాళ్ల అమర్చిన ఉచ్చులో చిక్కుకొని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న చిరుతని చూసిన స్థానిక రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడం,అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్న,సకాలంలో చిరుతకు ఉచ్చును తొలగించకపోవడం వల్ల చిరుత మరణించడం జరిగిందన్నారు.అటవీ శాఖ అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చుకోవడం కోసం అమాయకులైన రైతులని అరెస్టు చేసి జైల్లో పెట్టడం సిగ్గుచేటన్నారు.ఈ సంఘటనపైన మంగళవారం సిపిఐ నాయకులు సంఘటన స్థలాన్ని సందర్శించి గ్రామాల్లో విచారణ చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పిఎల్ నరసింహులు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు సమయానికి చిరుతకి ఉచ్చును తొలగించి ఉంటే చిరుత ప్రాణాలతో బయట పడేదని,రైతులు చిరుతకి నీరు అందించే ప్రయత్నం చేసిన,వారిని అధికారులు అడ్డుకోవడం,అధికారుల చిరుతని కాపాడే ప్రయత్నం చేయకపోవడం,అధికారుల నిర్లక్ష్యం,చేతకానితనం వల్ల చిరుత ప్రాణాల కోల్పోయిందన్నారు.వారి తప్పిదాలను రైతులపైన నెట్టివేసి తప్పుడుకేసులునమోదు చేసి జైల్లో పెట్టడం సిగ్గుచేటన్నారు. దళితుడైన గంగాధర్ తన కుటుంబ పోషణ కోసం ఒక నెల క్రితం కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటే,ఆభూమికి పక్కనే అడవలో చిరుత ఉచ్చులో చిక్కుకుందని గంగాధరపైన కేసు నమోదు చేసి జైల్లో పెట్టి ఆ కుటుంబానికి దిక్కే లేకుండా చేశారన్నారు.ఫారెస్ట్ అధికారులకు వేటగాళ్లతో మంచి సంబంధాలు ఉన్నాయని,వేటగాళ్లు చేసే ప్రతి పని ఫారెస్ట్ అధికారులకు తెలుసని,వేటగాళ్ల ఆగడాలను ముందే నియంత్రణ చేసి ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కాదని, అమాయకులైన రైతులపైన అక్రమ కేసులు పడేటివి కాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దీనిపైన అటవీ శాఖ అధికారులు కాకుండా,ఒక ఐఏఎస్ స్థాయి అధికారితో విచారణ జరిపించి వచ్చును అమర్చిన వారిని గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,చిరుత ప్రాణాలు కాపాడలేని అటవీ శాఖ అధికారులని సస్పెండ్ చేయాలని,రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి,దేవా,తిరుమల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకచెరువ మూడు రోడ్ల కూడలిలో మంగళవారం ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపాల్ మాదిగల అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఎస్సి వర్గీకరణ ఆర్డినన్స్‌తోఎమ్మార్పీఎస్మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ 30 ఏళ్ల ఉక్కు సంకల్పం తో కూడిన మంద కృష్ణ మాదిగ పోరాటం, చంద్రబాబు, మోడీ సహకారం తోనే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసి, 59 ఎస్సీ ఉపకులాలకు జనాభా దమాషా ప్రకారం న్యాయం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో తేవడంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్పిజాతీయనాయకులుసొట్టానరేంద్రబాబు మాదిగ మాట్లాడుతూ 70 సం,ల మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికై 30 ఏళ్లు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటం, స్వాతంత్రోద్యమం తర్వాత అంతటి గొప్ప ఉద్యమం గా నిలిచింద న్నారు.ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ స్ఫూర్తితో పేద వర్గాలకోసంఆరోగ్యశ్రీ,వికలాంగుల, వృద్ధుల, వితంతువుల ఉద్యమాల వలెమరిన్నిఉద్యమాలకు సిద్దపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప, జిల్లా నాయకులు వెంకటప్ప, చౌడప్ప, మండల అధ్యక్షుడు కృష్ణప్ప,ఎంఈ ఎఫ్‌నాయకులుటీచర్‌ఆదినారాయణ,టీచర్ నరసింహు లు, శివన్న, చిన్న రామయ్య, సీనియర్ నాయకులు రామప్ప, పెద్దన్న గట్టు రమణ, మండల ఇంచార్జు యాట మల్లికార్జున, మబ్బు రామచంద్ర, మండల అధ్యక్షులు తుడుము శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఎం ఎస్ పి నాయకులు తోపు రమణ, బయన్న, మేకల పెద్ద ఆంజనేయులు, ముత్యాలు వెంకటరమణ, తోపు పారేసు, రామచంద్ర, ప్రసాద్‌కుమార్,గింజలశివన్న,వంశీ,కొమ్మునరసింహులు, గంగరాజు, మహేష్, సురేష్, నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికలోడుతో దగ్ధమైన ట్రాన్స్ఫార్మర్లు



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట వైఎస్సార్సీపి ఆఫీసు వద్ద మంగళవారం తెల్లవారుజామున ట్రాన్స్ఫార్మర్స్‌షార్ట్‌సర్క్యూట్‌తోదగ్ధం అయ్యాయి. ఎండా కాలం కావడం విని యోగదారులు అధికంగా విద్యుత్ వినియోగించడంతో ట్రాన్స్ఫార్మర్ అధిక లోడ్ మూలంగా పెద్ద శబ్దం తో పేలి పోయి మంటలు అంటుకున్నాయి. అటుగా వెళ్తున్న వారు చూసి విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో అధికారులు వెంటనే స్పందించి కాలుతున్న ట్రాన్స్ఫార్మర్లకి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. సకాలంలో స్పందించి వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ అధికారులు డి ఈ ఎన్ రాజశేఖర్ రెడ్డి , ఏడి సురేంద్రనాథ్ సబ్ ఇంజనీర్ బి.వి సుమంత్ తమ సిబ్బందితో కలిసి విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకున్నారు. సుమారు 8లక్షలవరకునష్టంవాటిల్లినట్టు సబ్ ఇంజనీర్ వెల్లడిం చారు. సమీపంలోని అగ్ని మాపక సిబ్బంది ఎస్ ఎఫ్ ఓ మాబు సుభాన్, ఎల్ ఎఫ్‌బిసిఆర్‌సుబ్రమణ్యం, ఎల్‌ఎఫ్ సి.రవీంద్ర బాబు డిఓపి, సి నాగూర్ బాషా, ఎఫ్‌ఎమ్‌కె రాజేశ్వర్,హెచ్‌జినవీన్‌కుమార్‌రెడ్డి సంఘటనాస్థలానికిచేరుకొనిమంటలు చుట్టుపక్కల వ్యాపించకుండాఅదుపు చేసారు. సంఘటన స్థలా న్ని రాత్రి టౌన్ ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సందర్శించివివరాలు అడిగి తెలుసుకున్నారు.



# స్మార్ట్ మీటర్లు వద్దు,విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి



– సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార గోడ పత్రికలు విడుదల

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జగన్ సర్కారు పోయి,బాబు ప్రభుత్వం వచ్చినా ప్రజలకు విద్యుత్తు షాకులు తప్పడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు.స్మార్ట్ మీటర్లు వద్దు,విద్యుత్తు చార్జీలు తగ్గించాలని కోరుతూ ప్రచార గోడ పత్రికలను మంగళవారం ఆవిష్కంచారు.ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్తు భారాలను ప్రజల మోయలేక పోతున్నారని,మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని వాగ్దానం చేశారని తెలిపారు.అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా,తగ్గించకపోగా ఈ కాలంలో రూ.15,450 కోట్ల భారాలు మోపారని విమర్శించారు.బాదుడే బాదుడు పేరుతో రాష్ట్ర మొత్తం తిరిగిన తెలుగుదేశం పార్టీ నేతలు ఇప్పుడు మాత్రం ధరలు పెరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. లోకేష్‌బాబు పాదయాత్ర సందర్భంగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని పిలుపునిచ్చాడన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లు వ్యవసాయానికి,గృహాలకు బిగించడం దుర్మార్గమని అన్నారు. ప్రజలు ,రైతులు ఎవరూ పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగించమని అడగకపోయినా కోట్లాది రూపాయలు భారాలు ప్రజల మీద వేసి కంపెనీలకు లాభాలు చేకూర్చి పెడుతున్నారన్నారు.ఎక్కువమంది ఏ సమయంలో విద్యుత్తు వాడుకుంటారో ఆ సమయంలో యూనిట్ ధరలు పెంచే,టైమ్ ఆఫ్ డే విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమన్నారు.విద్యుత్తు స్మార్ట్ మీటర్ల బిగించడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని,టైమ్ అఫ్ ది డే విధానం రద్దు చేయాలని,విద్యుత్ బారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొంగడి కృష్ణమూర్తి,సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన పౌష్టిక ఆహార పక్షోత్సవాలు

**కలికిరి మేజర్‌న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో మంగళవారం బండకాడపల్లి అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహార పక్షోక్షోక్షవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు మొదట వెయ్యి రోజుల గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వరకు వారి సంరక్షణ పై శ్రద్ధ వహించుట ,లబ్ధిదారులు స్వయంగా తమకు తామే వారికి సంబంధించిన సమాచారాన్ని పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకోవడానికి వీలు కల్పించుట , కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ (సీఎం ఏ ఎం )అమలు చేయడం ద్వారా పోషకాహార లోపాలను తగ్గించుకోవడానికి వారికి అవగాహన కల్పించడం, చిన్నపిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యపరమైన జీవనశైలిని అలవాట్లను నేర్పించుట లాంటి నాలుగు అంశాలపై గర్భవతులకు బాలింతలకు పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఈ ఏడవ పౌష్టిక పక్షోక్షవాల కార్యక్రమం 8- 4 -2025 వ, తేదీ నుండి 22 -4 -2025 వ తేదీ వరకు నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అమ్మాజీ, ఏవి ప్రసన్న ,రెడ్డి రాణి ,జి పార్వతి, సూర్య కళ, తిరుమల, శ్రీలత ,ప్రమీల భాయ్, పి రాణి గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# సంతానలేమికి ఆయుర్వేద వైద్యంతో శాశ్వత పరిష్కారం

– పేదలకు ఉచిత వైద్యం,మందులకు మాత్రమే చార్జీలు – ఎస్.కె.ఆయుర్వేద హెల్త్ కేర్ డాక్టర్ ఎస్.కె.బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సంతానలేమి సమస్యతో బాధపడుతున్న వారికి తాము శాశ్వత పరిష్కారం చూపుతామని ఎస్.కె ఆయుర్వేద హెల్త్ కేర్ వైద్యులు డాక్టర్ ఎస్.కె.బాషా పేర్కొన్నారు. మంగళవారం ఆయన తమ కార్యాలయంలో మాట్లాడుతూ పిల్లలు లేని వారికి ఎందరికో తాను వైద్యం చేయడం ద్వారా వారికి పిల్లలు కలిగారని గుర్తు చేశారు.ఆయుర్వేద వైద్యం ద్వారా అల్లోపతి వైద్యంతో పోల్చుకుంటే తక్కువ ఖర్చుతో వందశాతం పిల్లలు కలిగేలా తాము విజయం సాధించిన కేసులే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు.ఇప్పటి వరకు 163 మంది పిల్లలు లేని దంపతులకు వైద్యం చేయడం జరిగిందని,నేడు వారందరు పిల్లలతో సంతోషంగా ఉన్నారన్నారు.గతంలో ఎక్కడైనా పిల్లలు కోసం వైద్యం చేయించుకొని,విఫలం చెందినవారికీ కూడ తాను ఆయుర్వేద వైద్యం ద్వారా పిల్లలు కలిగేలా చేసి వారి కుటుంబాల్లో పిల్లలు లేని లోటు లేకుండా చేశామని తెలిపారు.తమ వద్ద పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడుతో పాటు రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల వారికి వైద్య సేవలు అందించానని వివరించారు.పెళ్లి జరిగి పది నుండి ఇరవై ఏళ్లు వరకు పిల్లలు కలగకున్న అటువంటి కేసులను ఛాలెంజిగా తీసుకొని వారికి సంతానభాగ్యం కలిగే విధంగా సక్సెస్ సాధించామన్నారు.యాంత్రిక జీవితంలో స్త్రీ పురుషుల మధ్య పనిఒత్తిడి, మానసిక సమస్యలు,ఇతర వ్యసనాలు,అనారోగ్య సమస్యలు,పిసిఓడి



ప్రాబ్లెమ్,షుగర్ వ్యాధి,సాఫ్ట్ వేర్ ఉద్యోగులు,అనేక కారణాలతో నేడు సంతాన లేమితో ఇబ్బందులు పడు తున్నారని గుర్తుచేశారు.ఇలాంటి వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి అవసరమైన వైద్యం చేయడం ద్వారా వారికి సంతాన లేమిని దూరం చేయడం జరుగుతుంద న్నారు. కావున సంతాన లేమితోపాటు, శృంగారం, దాంపత్య జీవితంలో ఏదేని సమస్యకైన సామాజిక బాధ్యతగా నామ మాత్రపు ఖర్చుతో ఎస్.కె.ఆయుర్వేద హెల్త్ కేర్ నందు వైద్యం అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7382734386 నెంబరును సంప్రదిం చాలని కోరారు.పేదలకు మందులకు మాత్రమే ఛార్జీలు చెల్లిస్తే చాలని,తక్కువ ఖర్చుతో వందశాతం పిల్లలు లేని లోటు అధిగమిస్తారని పేర్కొన్నారు.

# భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

– ఫేస్ స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి వి.ఎస్.రెడ్డి – న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు ధరిత్రీ దినోత్సవం







**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఫేస్ స్వచ్ఛంధ సంస్థ న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్,న్యూఢిల్లీ వారి సౌజన్యంతో తేదీ ధరిత్రీ దినోత్సవాన్ని 'మన శక్తి–మన భూగ్రహం' అనే అంశంపై ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన 'పేస్' సంస్థ కార్యదర్శి వి.యస్ రెడ్డి మాట్లాడుతూ శిలాజ ఇంధనాలైన బొగ్గు,గ్యాస్ నుండి ఉత్పత్తి చేయబడుతున్న విద్యుత్తు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని, జల విద్యుత్తు కూడా మంచిది కాదని, సౌరశక్తి,పవన్ విద్యుత్తు మొదలగు అక్షయమైన వనరుల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయాలని తద్వారా మన ధరిత్రిని కాపాడుకోవాలన్నారు. ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలకు ప్రధాన కారణం శిలాజ ఇంధనాలేనని, ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన కార్బన్ డయాక్సైడ్ (సీఓ 2) ఉద్గారాలలో 89% ఫాసిల్ ఇంధనాలు మరియు పరిశ్రమల నుండి వచ్చాయని,శుద్ధమైన ఇంధనాల కోసం ప్రజలు ప్రభుత్వాలను డిమాండ్ చేయాలని వి.యస్.రెడ్డి కోరారు.అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ యన్.రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళి మనుగడకు, పర్యావరణానికి ప్లాస్టిక్ వ్యర్థాలు తీవ్ర హాని చేస్తున్నాయని,ప్లాస్టిక్ ప్రభావంతో భూమిపై నివసిస్తున్న ప్రాణులన్నింటికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా యన్.వర్షా రెడ్డికి మొదటి బహుమతి రెండువేల రూపాయలు,రెండవ బహుమతిగా యస్.గౌస్ అహమద్ మరియు కె.విజయకిరణ్ లకు వేయి రూపాయలు చొప్పున మూడవ బహుమతిగా యస్.హర్షిత మరియు యం.రోహిత్ లకు ఐదు వందల రూపాయలు చొప్పున అందచేయడం జరిగింది.ఈ పోటీలో పాల్గొన్న అందరికీ సర్టిఫికేట్లు అందచేశారు. ఇందులో భాగంగా విద్యార్థులచే పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ రాలీ నిర్వహించారు.గుడ్డ సంచులను,మొక్కలను పంపిణీ చేశారు.విద్యార్థులు,నిర్వాహకులు మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆదివిష్ణు,రెడ్డిరాణి,తేజస్వినిల తో పాటు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి లేనిదే మానవ మనుగడ లేదు

– జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** ప్రకృతి లేనిదే మానవ మనగడ లేదని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్ అన్నారు.ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ప్రాంతంలోని ప్రజలకు కరపత్రాలు పంచిపెట్టి వారికి అవగాహన కల్పించారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూమనిషికి ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని,ప్రకృతి లేనిదే మానవ మనుగడ లేదని,అటువంటిది నేడు మనం ప్రకృతిని అనేక రకాలుగా ధ్వంసం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నా మన్నా రు.నీరు, ఇంధనం,విద్యుత్ వంటి విలువైన వనరుల వినియోగంలో పొదుపు అలవర్చుకొని తద్వారా ధరిత్రి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.

# రేపు లక్కిరెడ్డిపల్లి మండల సమావేశం

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ సభా భవనంలో 24వ తేదీ గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉషారాణి తెలిపారు మండల సమావేశానికి మండల అధ్యక్షుడు మద్ది రేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తారని తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు మండలంలోని త్రాగునీరు వైద్య విద్య ఉపాధి మరియు ఇతర సమస్యల పైన సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మండలంలోని అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

# సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బి. సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూఈరోజుల్లోవిద్యార్థులుఎన్నో అవకాశాలు, ఎన్నో ఎంపికల మధ్య అయోమయానికి లోనవుతున్నారని, ఒకప్పుడు ఇంటి పెద్దలు చెప్పినదానిని అనుసరించి చదువు పూర్తి చేసి ఉద్యోగం పొందేవారు. కానీ నేటి పోటీ ప్రపంచంలో, మన ఆసక్తులు, నైపుణ్యాలు, మార్కెట్ అవసరాలు ఇవన్నీ పరిగణనలోకి తీసుకొని కెరియర్ ఎంపిక చేసుకోవాలి.మనకి ఏ రంగంలో ఆసక్తి ఉందో ప్రాథమిక అవగాహనకు వచ్చిన తర్వాత లక్ష్యాన్ని నిర్దేశించుకునిలక్ష్యసాధనకు సరైన శిక్షణ కోర్సులను ఎంచుకోవాలని తెలియ జేశారు.ముందుగా మీ శక్తి, ఆసక్తి, స్వభావం తెలుసుకొని సంబంధిత రంగంలో అనుభవం ఉన్నవారి సలహాలు తీసుకోవాలి.కెరియర్ కౌన్సిలింగ్ సెంటర్లు లేదా నిపుణులను సంప్రదించాలి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుని కమ్యూ నికేషన్ స్కిల్స్ మెరుగు పరుచుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ పరిశీలన ,వ్యక్తి యొక్క ఆసక్తులు, బలాలు, స్వభావం గుర్తించడం, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న రంగాలు, ఉద్యోగాలు, వాటి అవసరాలుగురించిఅవగాహనపెంచుకోవాలని సూచించారు.వ్యక్తిగత లక్ష్యా లను స్థిరీకరించడం, వాటికి చేరుకునే మార్గాన్ని తయారు చేయడం విద్య, శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధికితగినప్రణాళికరూపొందించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాది. స్తారని అభిప్రాయపడ్డారు. కెరియర్ గైడెన్స్ కార్యక్రమంద్వారాసరైనరంగం ఎంచుకునే అవకాశంటెన్షన్, ఒత్తిడి తగ్గడంస్వీయ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు సాగడం వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ బి. సుబ్రహ్మణ్యంను సన్మానించిజ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

– మదనపల్లి డిఎస్పి మహేంద్ర సూచనలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతోమెలగాలని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర పేర్కొన్నారు.మంగళవారం బి.కొత్తకోట సీఐ జీవన్ గంగనాథ్‌బాబుమండలంలోని రౌడీషీటర్లు అందరిని స్టేషనుకు పిలిపించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మండలంలో ఎలాంటి నేరాలు చేయకుండా మంచి పరివర్తనతో మెలగాలని,నేరాలకు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని,రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరిం చారు.మండలంలో ప్రశాం తమైన వాతావరణం నెలకొల్పేం దుకు ప్రజల సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664